# తాగునీటి సమస్యలేకుండా చూడాలి



గౌతాపూర్‌లోని స్మశాన వాటికను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ

తాండూరు రూరల్, ఏప్రిల్ 19 : వేసవిలో తాగునీటి సమస్యలేకుండా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర రాహుల్ శర్మ అధికారులను ఆదే శించారు. శుక్రవారం తాండూరు మండలంలోని గౌతాపూర్, చెంగోల్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రా మాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూ చించారు. హరిత హరం కింద మొక్కలు నర్సరీల్లో పెంచాలని తెలిపారు. పెంచిన మొక్కలను వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధం చేయాలని సూ చించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత లేకుండా చూడాలన్నారు. మంచినీటి ట్యాంకులను శుభ్రంగా ఉండేలా చూడా లని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శపాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఈఈ వెంకట్‌రావు, ఎంపీవీవో రతన్‌సింగ్ ఉన్నారు.

# పోలింగ్ ప్రక్రియకు ముందస్తు చర్యలు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

కొడంగల్, ఏప్రిల్ 19: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వచ్చే నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో భాగంగా పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పరిశీలించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గురుకుల పాఠ శాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో నిర్వహించే పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లు, పరిస్థితులపై ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగిందని, పాఠశాల ప్రిన్సిపల్ బలరాంతో మాట్లాడి విద్యార్థుల సౌకర్యాలు. బోధన వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో ధాన్యం అమ్ముకోవడానికి

# అవకాశం కల్పించాలి



బొంరాస్‌పేట, ఏప్రిల్ 19 : దుద్యాల మండలంలోని నా స్కంపల్లి గ్రామంలో ధాన్యం కొను గోలు కేంద్రం లేనం దున కొడంగల్‌లో ధాన్యం అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలని మాజీ సర్పంచ్ సాయిలు, రైతులు సురేం దర్‌రెడ్డి, మల్లప్ప శుక్రవారం కడా ప్రత్యే కాధికారి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నాస్కంపల్లిలో 40 ఎకరా లలో యాసంగిలో వరి పంట సాగు చేశారని, సుమారు ఆరు వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని, గ్రామానికి పది కిలోమీ టర్ల దూరంలో ఉన్న చెట్టుపల్లితండాలో ధాన్యం కొను గోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైతులు ధాన్యాన్ని అంత దూరం తరలించడానికి ఇబ్బందులు పడుతున్నారని, దగ్గరలో ఉన్న నియో జకవర్గ కేంద్రంలో అమ్ముకోవడానికి అవకాశం కల్పిం చాలని రైతులు కోరారు. పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తానని కడా ప్రత్యేకాధికారి రైతులకు హామీ ఇచ్చారు.

## పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

వికారాబాద్, ఏప్రిల్ 19 : సక్రమంగా విధులు నిర్వహించని పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం సస్పెన్షన్ చేశారు. మోమిన్‌పేట మండలం గోవిందాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫెరోజ్‌ఖాన్ కొంత కాలంగా గ్రామంలో పనులు సక్రమంగా నిర్వహించడం లేదని, అధికారుల ఆదేశాలు పాటించడం లేదని, సమాచారం ఇవ్వకుండానే విధులకు డుమ్మా కొడుతున్నారని ఎంపీడీవో, ఎంపీవోలు ఫిర్యాదు చేశారు. పంచాయతీ రాజ్ శాఖ చట్టం ప్రకారం కార్యదర్శిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్యులు జారీ చేశారు.

## తాగిన మైకంలో డీ హైడ్రేషన్‌తో వ్యక్తి మృతి

పరిగి, ఏప్రిల్ 19 : కల్లు తాగిన మత్తులో ఎండలో పడి డీ హైడ్రేషన్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పరిగి పట్టణ శివారులో జరిగింది. ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం పరిగి పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన బేగరి జంగయ్య కల్లుతోపాటు మద్యం తాగేవాడు. ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో జంగయ్య బంధువులు కిష్టాపురంలో మృతి చెందగా అంత్యక్రియలకు జంగయ్య భార్య లక్ష్మీ, కొడుకు వెళ్లారు. ఇంటి దగ్గర కూతురు పర మేశ్వరి ఉండగా ఉదయం 11 గంటల సమయంలో జంగయ్య ఇంటికి వెళ్లి తాగిన మైకంలో అన్నం తినకుండానే తిరిగి బయటకు వెళ్లిపోయాడు. రాత్రి 7 గంటల సమయంలో భార్య లక్ష్మీ ఇంటికి రాగా రాత్రి వరకు సైతం జంగయ్య ఇంటికి తిరిగి రాలేదు. 19వ తేదీ శుక్రవారం వాగు సమీపంలో ఓ వ్యక్తి శవం బయల్పడగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక వ్యక్తి లక్ష్మికి ఫోన్ చేసి జంగయ్య వలె ఉన్నది చూడాలని చెప్పగా ఆమె పరిశీలించి గుర్తించింది. తాగిన మైకంలో వెళ్లి పడిపోవడంతో డీ హైడ్రేషన్ వల్లే జంగయ్య చనిపోయి ఉంటాడని, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

### హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

వికారాబాద్/తాండూరు రూరల్, ఏప్రిల్ 19: ఓ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి కె. సుదర్శన్ తీర్పు ఇచ్చారని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూరు మండలం, కరణ్‌కోట గ్రామా నికి చెం దిన వడ్డే శ్యామలమ్మ (20.02.13) ఇంట్లో ఉండగా, వరుసకు తమ్ముడైన మంచిర్యాల లింగప్ప ఇంట్లోకి వచ్చా డు. రెండు సంవత్సరాల క్రితం తన వద్ద తీసుకున్న తులంన్నర బంగారంతో పాటు రూ.30 వేలు ఇవ్వాలని కోరిం ది. ఇంట్లో వడ్డే శ్యామలమ్మ ఒం టిపై కిరోసిన్ పోసి, నిప్పంటించాడు. తీవ్రగాయాల పాలైన శ్యామలమ్మను చికిత్స నిమిత్తం తాండూరులోని దవాఖానాకు తరలిం చా రు. మెరుగైన చికిత్స కోసం హైదరా బాద్‌లోని గాంధీ దవాఖానాకు తరలిం చారు. దవాఖానాలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు అప్పట్లో వడ్డే దాస్ అప్పటి ఎస్సై శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశాడు. అనం తరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఈ కేసు పై వాదోపవాదనలు జరి గాయి. డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జ్ కె.సుదర్శన్ శుక్రవారం నిందితుడు మంచిర్యాల లింగప్ప(39)కు జీవిత ఖైదు విధించడంతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు తెలిపారు. నింది తుడికి శిక్షపడేలా కృషి చేసిన అప్పటి కరణ్ కోట ఎస్సై శ్రీనివాస్, రెండవ ఐఓ ఎన్. శ్రీనివాస్, ఎస్సై విఠల్ రెడ్డి, సీఐ అశోక్, పీపీ జి.నారాయణ గౌడ్, రవికుమార్, సీడీఓ షేక్ సలీం పాషా, పి.గోపాల్, బ్రీఫింగ్ ఆఫీసర్ రాంబాబు, కోర్టు లయసన్ ఆఫీ సర్ బి.వీరన్నలను ఎస్పీ అభినం దించారు.

# కొండా విశ్వేశ్వర్‌రెడ్డి దొర

- ఇంటికి పోతే తలుపులు తీయడు
- ఆయనకు ఓటేస్తే సేవ ఏం చేస్తాడు
- చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి



బషీరాబాద్, ఏప్రిల్ 19 : చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పెద్ద దొర, ఆయన ఇంటికి పోతే తలుపులే తీయడు ఆయనకు ఓటు వేస్తే ప్రజలకు ఏం సేవ చేస్తాడని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మైల్వార్, ఏక్మాయ్, దామర్‌చేడ్, బషీరాబాద్, నవల్గా, గొట్టిగఖుర్దు, కాశీంపూర్, మంతట్టి గ్రామాల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలో నల్లధనాన్ని తెల్లగా చేసి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ 15 లక్షలు వేస్తామన్నారు..వేశారా అంటూ ప్రజలను ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు సేవ చేశానన్నారు. ఆ సమయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బయటికి కూడా రాలేదని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. మత రాజకీయాలు తప్ప అభివృద్ధి, ప్రజల సంక్షేమం వారికి పట్టదన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కరుణా అజయ్ ప్రసాద్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అజయ్‌ప్రసాద్, బుయ్యని సత్యనారా యణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పవన్‌ఠాకూర్, దామర్‌చేడ్ రాజు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

కొడంగల్, ఏప్రిల్ 19: మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలకు చెందిన మహ్మద్ అయాన్ గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్ తెలిపారు. స్థానిక మహాత్మా జ్యోతీబాపూలే గురుకుల పాఠశాలలో 6వ తరగతిలో చేరేందుకు ఎంపికైనట్లు తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్షలో సీటు సాధించినం దుకు గాను విద్యార్థికి ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సంధ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.
తాండూరు రూరల్: తాండూరు మండలం, రాంపూర్‌తండాకు చెందిన ఇద్దరు గిరిజన విద్యార్థినులు ఎస్టీ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం మనోహర్ తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న తనుజ, అక్షితలు 5 వ తరగతి ఎస్టీ గురుకుల పాఠశాలలో సీటు సాధించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నిరుపేద పెండ్లికి ఆర్థిక సాయం



యాచారం : బియ్యం, పట్టుచీర అందజేస్తున్న ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింత్ నాయక్

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 19: అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన పేద యువతి పెండ్లికి బీఆర్ఎస్ నాయకుడు దండెం రాంరెడ్డి ఆర్థిక సాయం అందించారు. శోభ, లక్ష్మయ్యగౌడ్ దంపతుల కుమార్తె దివ్య వివాహం కోసం దండెం యాదమ్మ నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం పెద్దఅంబర్‌పేటలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో క్రాంతిగౌడ్, శ్రీనివాస్, శివ ప్రసాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం** : మండలంలోని మంథన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన కడారి యాదయ్య కూతురు వివాహానికి అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొర్ర జ్యోతి అరవింత్ నాయక్ చేయూతనిచ్చింది. ఆడబిడ్డ పెళ్లికి తమవంతు సాయంగా క్వింటాల్ బియ్యంతో పట్టు చీరను అందజేశారు.

## వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న త్రిదండి శ్రీమన్నారాయణజీయర్ స్వామి

కడ్తాల్, ఏప్రిల్ 19 : మండల పరిధిలోని బాలాజీనగర్ గ్రామ పంచాయతీలో గల ధనరాశి కొండపై కొలువుదీరిన రాధాకృష్ణస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. రాధాకృష్ణస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవాన్ని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ అహోబిల జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిదండి స్వామి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ బీచ్యానాయక్, మాజీ సర్పంచ్ కమ్లీనాయక్, రామేశ్వర్‌దాసు మహారాజ్, మనున చెన్నప్ప పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తనిఖీలు

### రూ. 14.38 కోట్ల నగదు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా.. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.14.38 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.రెండు కోట్ల ఒకలక్ష విలువజేసే ఇతర వస్తువులు, 20,768.42 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 196 మందిపై కేసులు నమోదు చేసి, 193 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 400 ఫిర్యాదులు రాగా, వాటిని పరిష్కరించినట్టు పేర్కొన్నారు. 263 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైనట్టు వివరించారు. 2,914 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్డ్‌రాస్ తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ4.33 లక్షల నగదు, రూ.2,440లక్షల విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

### టెట్ మినహాయింపుతో

## ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ, పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కొడంగల్, ఏప్రిల్ 19: ఉపాధ్యాయ అర్హత టెస్టు(టెట్) ఐదు సంవత్సరాల మినహాయింపు ఇచ్చి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ, పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్కూల్ అసిస్టెంట్ నర్సింహులు పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఉద్యోగులకు భవిష్యత్తులో చక్కని పీఆర్సీ ఇప్పించే బాధ్యత తీసుకొంటామని, ఉపాధ్యాయులందరూ పీఆర్టీయూను బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, కొడంగల్ మండల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ హాఖ్, యాదగిరితో పాటు వివిధ మండలాల పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ▪ సైబర్ నేరాలపై అవగాహన



పెద్దేముల్, ఏప్రిల్ 19 : సైబర్ నేరాల పట్ల, వివిధ రకాల ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దేముల్ మండల ఏఎస్ఐ బక్కన్న సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎస్ఐ కె.గిరి ఆదేశాల మేరకు సిబ్బంది బాల్‌రాజ్‌గౌడ్, సంతోష్, జగన్‌లతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన, సీసీ కెమెరాల పనితీరు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయాల్లో టోల్‌ఫ్రీ నంబర్ 100 డయల్ చేసి సాయం పొందాలని సూచించారు.

## ▪ చలివేంద్రం ప్రారంభం



వికారాబాద్, ఏప్రిల్ 19 : మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ తరపున ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సీఐ ఆంజనేయులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధం..తప్పిన ప్రాణాపాయం

మొయినాబాద్, ఏప్రిల్ 19: షార్ట్‌సర్క్యూట్‌తో కారు దగ్ధమైంది. కారు రన్నింగ్‌లో ఉన్న సమయంలో ఒక్కసారిగా మంటలు రావడంతో కారులో ఉన్న వ్యక్తి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్‌ఫీల్డ్ సమీపంలో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పక్కన జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన మల్కా సుధాకర్ తన వ్యాగనర్ కారును నగరంలో సర్వీసింగ్‌కు ఇచ్చారు. శుక్రవారం ఉదయం కారును తీసుకుని గ్రామానికి వెళ్తుండగా కేతిరెడ్డిపల్లి గేట్ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ రిసార్టు ఎదుట కారు షార్ట్ సర్క్యూట్‌తో మంట వ్యాపించాయి. సుధాకర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. కారు మంటల్లో కాలిపోయింది. తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## వీరశైవలింగాయత్-లింగబలిజ సంఘం నూతన కార్యవర్గం

పెద్దేముల్, ఏప్రిల్ 19: వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం మండల అధ్యక్షుడుగా తట్టేపల్లి గ్రామానికి చెందిన కె.సంగమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం తాం డూరులోని ఆర్‌వీఎల్ఎల్‌బీఎస్‌కు సంబంధించిన జిల్లా అధ్యక్షుడు పటేల్ ఉదయ్ శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు మోళిగి వీరేశంల ఆధ్వర్యంలో వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం సమావేశాన్ని సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ మేరకు పెద్దేముల్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.అందులో పెద్దేముల్ మండల వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం గౌరవ అధ్యక్షుడిగా బి.బస్వరాజ్, అధ్యక్షుడిగాకె.సంగమేశ్వర్, ఉపా ధ్యక్షులు గా ఏ.చంద్రశేఖర్, సందీప్, డి.శాంత్‌కుమార్, సిద్దేశ్వర్, జి.ఆనంద్ కుమార్‌లను, ప్రధాన కార్యదర్శిగా వి.రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బలిక బస్వరాజ్, సహాయ కార్యదర్శిగా విజయ్‌కుమార్,మాణిక్ పటేల్, కె.అశోక్, బి.రాజ్‌కుమార్, పి.సోమ శేఖర్, విజయ్‌కుమార్‌లను, కోశాధికారిగా బలిజ రాజును, సలహాదారుగా టి.బాబేశెట్టి, సభ్యులుగా బి.శేఖర్,మల్లిఖార్జున్, పి.సంగమేశ్,బస్వరాజ్,శ్రీకాంత్,నాగరాజ్,బి.శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

### నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పూడూరు,ఏప్రిల్ 19 : పూడూరు మండలం మన్నెగూడ గ్రామంలోని క్రీడా మైదానంలో శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తునట్లు తిర్మలా పూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య తెలిపారు. మన్నెగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని యువకుల ఆధ్వర్యంలో జరిగే ఈ టోర్నమెంట్‌కు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు జి.రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

### తల్లి మృతి, కూతురికి తీవ్ర గాయాలు

### శంషాబాద్ ఔటర్‌రింగ్ రోడ్డుపై ఘటన

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 19: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి మరణించగా, కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన ఈ ఘటన వివరాలను శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ నర్సింహారావు తెలిపారు. కర్నూల్ పట్టణానికి చెందిన మాలతి (55), ఆమె కూతురు మౌళికతో సహా ఐదుగురు ఓ కారులో పెద్ద అంబర్‌పేట నుంచి గచ్చిబౌలికి వెళ్తున్నారు. శంషాబాద్ సమీపంలోని ఔటర్‌రింగ్ రోడ్డుపై ఓ లారీ పార్కింగ్ చేసి ఉంది. వేగంగా వెళ్తున్న కారు.. పార్కింగ్ చేసి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మాలతి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె కుతూరు మౌళిక తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదంలో కారు దెబ్బతిన్నది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## నగదుతో ఉడాయించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 19: పనిచేస్తున్న సంస్థకు చెందిన నగదును తస్కరించి.. ఉడాయించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. దోమల్‌గూడకు చెందిన జి.నరేశ్ ఎనిమిది నెలలుగా అఫ్జల్‌గంజ్‌లోని కుల్‌దీప్ వైన్స్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 18న షాపులో రోజువారీ కలెక్షన్‌గా వచ్చిన రూ. 8.33 లక్షల నగదును బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎస్ బ్యాంక్‌లో డిపాజిట్ చేసేందుకు అదే షాపులో పనిచేస్తున్న తేజతో కలిసి బయలుదేరాడు. నరేశ్ బైక్ నడిపిస్తుండగా.. క్యాష్ బ్యాగుతో తేజ వెనుక కూర్చున్నాడు. బ్యాంకు వద్దకు వచ్చిన తర్వాత..నగదు బ్యాగ్‌తో నరేశ్ లోనికి వెళ్లగా.. తేజ బ్యాంకు బయటే ఉండిపోయాడు. బ్యాం కులో డబ్బు డిపాజిట్ చేసే సమయంలో లెక్కించగా.. రూ.1.50 లక్షలు తగ్గాయి. దీంతో బయటకు వచ్చి చూడగా తేజ కనిపించలేదు. అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. అన్ని ప్రాంతా ల్లో గాలించినా లాభం లేకపోవడంతో శుక్రవారం నరేశ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అనుమతులు లేకుండా ఔషధాల విక్రయం

### ఫిలింనగర్‌లోని క్లినిక్‌లో సోదాలు

బంజారాహిల్స్,ఏప్రిల్ 18: ఔషధ నియంత్రణ మండలి అనుమతులు లేకుండా అడ్డగోలుగా మందుల నిల్వ చేయడంతో పాటు రోగులకు విక్రయిస్తున్న క్లినిక్ నిర్వాహకురాలిపై కేసు నమోదు చేశారు. అధికారుల కథనం ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఔషధ నియంత్రణ మండలి అధికారులు చేస్తున్న తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఫిలింనగర్‌లోని అన్నపురెడ్డి రాజ్యలక్ష్మి నిర్వహిస్తున్న క్లినిక్‌లో కూడా సోదాలు చేశారు. సుమారు లక్ష విలువజేసే 40 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. గుర్తింపు పొందిన ఫార్మసీలో, వైద్యుల ప్రిస్క్రిప్షన్ ద్వారానే విక్రయించాల్సిన అనేక రకాల యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్, అధిక డోసేజీ కలిగిన మందులను రోగులకు ఇస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మందుల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందులు విక్రయించడం, నిల్వ చేయడంతో రాజ్యలక్ష్మిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## పోలీసుల విధులకు ఆటంకం..

### ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష

మాదన్నపేట, ఏప్రిల్ 19: పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. కాంచన్‌బాగ్ పోలీసులు రాత్రి సమయంలో హాఫీజ్ బాబానగర్‌లో గస్తీ చేస్తుండగా.. బాబానగర్‌కు చెందిన మాజీద్, జుబేర్ పాషా అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి ప్రశ్నించారు. దీంతో ఆ ఇద్దరు పోలీసుల పట్ల దుర్భాషలాడుతూ.. విధులకు ఆటంకం కలిగించారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం వారిద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధించింది. ఇద్దరిని జైలుకు తరలించారు.

## రాజాసింగ్‌పై సుమోటోగా కేసు నమోదు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 19: శ్రీరామనవమి సందర్భంగా గోషామహల్ శాసనసభ్యులు రాజాసింగ్ నిర్వహించిన శోభాయాత్ర యాత్రకు పోలీసు శాఖ అనుమతి నిరాకరించారని, నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీ నిర్వహించడంతో అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం అతడిపై సుమోటోగా కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ లింగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్, అతడి అనుచరులు జోగేందర్ సింగ్, బిట్టుపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా శోభాయాత్ర నిర్వహించడం, బాణాసంచా కాల్చారని, దీంతో ఆ సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడినట్టు కేసులో పేర్కొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.61 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
T. Rajendar Reddy and others ... Opponents
NOTICE
To
4) Rangi Basthanth, S/o Rangi Bheemappa, aged 47 years, Occ: Teacher, O/o ZPHS at Chellapur (V), Doulthabad (M), Vikarabad (D), R/o H.No.2-85, Padhanandigama (V), Kodangal (M), Vikarabad (D).
Opponents No.4
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-04-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.58 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
K. Vijay Kumar and others ... Opponents
NOTICE
To
1) K. Vijay Kumar, S/o K. Venkat Rathna Reddy, aged 39 years, Occ: Business, R/o H.No.3-42, Pollepally (V) Doma (M), Vikarabad (D).
Opponents No.1
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-04-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.58 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
K. Vijay Kumar and others ... Opponents
NOTICE
To
2) K. Ravinder S/o K. Jagadeeshwar, aged 36 years, Occ: Circle Inspector (E.M.P. ID No.2605530). O/o Police station at Togutta (V&M), Siddipet (D), R/o H.No.1-9, Shreeram Nagar of Mohinabad (M), Rangareddy (D)
Opponents No.2
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-04-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415